# ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు.సుమారు గంట పాటు, ఆలయ అర్చకులు ప్రధాన ఆలయంలోని ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు.వేదపండితుల, వేద మంత్రోచ్చారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది.లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎ.భాస్కరరావు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు.


సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 09, ఏప్రిల్ 2025 పేజీలు - 8








# వైభవంగా సీతారాములవారి రథోత్సవం

*నల్గొండ జిల్లా బ్యూరో*

వైభవంగా రాములవారి రథోత్సవం వైభవంగా సీతారాముల రథోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రామగిరిలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ప్రాంగణం నుంచి ఎన్.జి. కాలేజీ శివాజీ నగర్ మీదుగా కోలాటాలు భజనలు కీర్తనలు పాడుకుంటూ భక్తులు అధిక సంఖ్యలో జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ రామ నామంతో రాముల వారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, చైతన్య దంపతులు ఆలయ ఈవో జయరామయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, చకిలం వేణుగోపాలరావు, సంధ్యారాణి, వికాస తరంగిణి సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం చారిత్రాత్మకం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



*నల్గొండ జిల్లా బ్యూరో*

సన్న బియ్యం పథకం పేదలకు మేలు జరిగే పథకమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, మాడుగుల పల్లి మండలం, ఇందుగుల గ్రామంలో సన్న బియ్యం పథకం లబ్దిదారు జానకమ్మ ఇంట్లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జి అధికారి హరీష్ కుమార్‌లతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని, గతంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత కింద దేశవ్యాప్తంగా బియ్యం పంపిణీ చేసేదని, అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉచిత బియ్యం పంపిణీ జరిగిందని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చౌకధర దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యాన్ని పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నదని, ఇది నూటికి నూరు శాతం పేదలకు మేలు జరిగే కార్యక్రమమని అన్నారు. సన్న బియ్యం పంపిణీ పట్ల లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారన్నారు. సన్న బియ్యాన్ని సక్రమంగా సరఫరా చేసేందుకు జిల్లాలోని సుమారు 1000 రేషన్ షాపులకు నూటికి నూరు శాతం బియ్యాన్ని తరలించడం జరిగిందని, 9 ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద వేయింగ్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశామని, ఎక్కడ ఎలాంటి తప్పులు దొర్లకుండా, లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్నిచోట్ల సన్న బియ్యం పంపిణీ సక్రమంగా జరుగుతున్నదని, సన్న బియ్యం పంపిణీ తో పాటు, లబ్ధిదారులతో కలిసి జిల్లాలోని ప్రజాప్రతినిధులందరూ భోజనం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ప్రతి పేద కుటుంబానికి చేరుకోవాలన్నదే తమ లక్ష్యం అని అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఇదే మండలం, పాముల పహాడ్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను, ఓపి, ఇన్‌పేషెంట్ సేవలు, వైద్య పరికరాలు, భవనం ,ఇతర సౌకర్యాలను డాక్టర్ సత్యనారాయణ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో తాగునీటి సమస్య ఉందని తెలుపగా తక్షణమే మోటారు, బోరు మంజూరు చేశారు. అంతేకాక వేసవిని దృష్టిలో ఉంచుకుని రోగులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకుగాను వార్డుతో పాటు, ఓపీలో రెండు ఏసీలను మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతోపాటు, వ్యాక్సిన్, మందులు ఉంచేందుకు ఒక డొమెస్టిక్ ఫ్రిడ్జ్ ను మంజూరు చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి ఎదురుగా ఉన్న పాడుబడిన భవనాన్ని వెంటనే తొలగించాలని ఎంపీడీవోను ఆదేశించారు. కాగా మంగళవారం ఓపి సుమారు 50 మంది వరకు వచ్చారు. హాజరు రిజిస్టర్‌ను, ఏఎన్‌సి రిజిస్టర్‌లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. స్టెరిలైజేషన్ కిట్‌ను, డెలివరీ కిట్‌ను, బేబీ వార్మర్‌ను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జి అధికారి హరీష్, తహసిల్దార్, పిహెచ్‌సి డాక్టర్ సత్యనారాయణ, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు చేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



*నల్గొండ జిల్లా బ్యూరో*

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి నూటికి నూరు శాతం హాజరు ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, సమస్యలను ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మమత ద్వారా అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సి బిల్డింగ్ పురాతనమైందని, కొత్త భవనం మంజూరు చేయాలని, అలాగే ప్రస్తుతం ఉన్న ప్యూరిఫైయర్ తాగునీటి యంత్రం సరిగా పనిచేయడం లేదని, డెలివరీ చేసేందుకు టేబుల్లు, ఆటో క్లేవ్స్ తదితర పరికరాలు కావాలని డాక్టర్ మమత జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా, జిల్లా కలెక్టర్ వాటిని మంజూరు చేసేందుకు అంగీకరించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా డెలివరీలతో పాటు, పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్‌కు, సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ ను ,లైబ్రరీని పరిశీలించారు. కాగా మోడల్ స్కూల్‌లో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు విషయమై ఆమె మోడల్ స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడి ఎలా చదువుతున్నారని? భోజనం బాగుందా ? అన్ని సౌకర్యాలు సౌకర్యాలు బాగున్నాయా ? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా ? అని ప్రశ్నించారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని, అలాగే నాణ్యమైన భోజనం ఇవ్వాలని, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, మండల అధికారులు తదితరులు ఉన్నారు.

### కోదాడ ప్రాంత వాసి

## జ్యోతిర్మయి రాణికి ఉస్మానియా నుండి డాక్టరేట్ ప్రధానం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణ పరిధిలోని లక్ష్మి పురం గ్రామానికి చెందిన కవ్వంపల్లి జ్యోతిర్మయి రాణికి ఉస్మానియా విశ్వవిద్యాలయం గణిత శాస్త్రంలో డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ " సర్టెన్ ఫిక్స్ అండ్ కపుల్డ్ ఫిక్స్ పాయింట్ థీరమ్స్ ఇన్ వేరియస్ టైప్స్ ఆఫ్ మెట్రిక్ స్పేసెస్ విత్ అప్లికేషన్స్" అనే అంశంపై ప్రొఫెసర్ వి.నాగరాజు పర్యవేక్షణలో థీసిస్ సమర్పించినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసినట్లు తెలిపింది. డాక్టర్ కవ్వంపల్లి జ్యోతిర్మయి రాణి ప్రస్తుతం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ సాధించడం పట్ల కోదాడ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఆమెను అభినందించారు.

## ఎమ్మెల్సీ దయాకరన్నకి శుభాకాంక్షలు



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : ఇటీవల జరిగిన శాసన సభ్యుల కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికై సోమవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసిన నూతన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కి న్యూస్ టు డే తెలంగాణ యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు నాగటి హరీష్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతటి అవకాశాన్ని దళిత ముద్దు బిడ్డకు ఎమ్మెల్సీగా స్థానం కల్పించినందుకు గాను కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి ఎప్పటికైనా సముచిత న్యాయం కల్పిస్తుందని మరోసారి రుజువు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కి, మంత్రులకి, ఆయన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యేలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## మాదగోని లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన పున్న కైలాష్ నేత

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని రత్తిపల్లి గ్రామానికి చెందిన నిజామాబాద్ ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత మాదగోని మారయ్య గౌడ్, మునుగోడు మండల విలేకరి మాదగోని బిక్షం గౌడ్‌ల మాతృమూర్తి మాదగోని లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత మంగళవారం రతిపల్లి గ్రామంలో మాధగోని లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో మునుగోడు తాజా మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్ గౌడ్, శేఖర్ రెడ్డి, కాటం వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.



### ధాన్యం కొనుగోలు కేంద్రాలలో

## వసతులు కల్పించాలని రైతు సంఘాల ధర్నా



కోదాడ, మేజర్‌న్యూస్ : ఆరు కాలం కష్టపడి పంట పండించిన రైతు తన పండిన పంటను అమ్ముకోవడానికి కంటతడి పెడుతున్నాడననికోదాడ పట్టణ పరిధిలో గల తమ్మర బండపాలెం వద్ద కోదాడ, ఖమ్మం జాతీయ రహదారిపై అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు మంగళవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం సంబంధిత అధికారులు మొక్కుబడిగా టెంటు వేసి రిబ్బన్ కట్ చేసి వెళ్ళినారు తప్ప ఇంతవరకు కాంటాలు ఏర్పాటు చేయడంలో రైతులకు బస్తాలు ఇవ్వడంలో మొండి వైఖరి వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినాక రైతు పండించిన పంటను కొనడంలో మాత్రం చవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు బస్తాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా విషయం తెలుసుకున్న అనంతగిరి ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాదు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, మల్లెబోయిన వెంకటేష్ బాబు, సామినేని సుబ్బారావు, సామినేని నాగేశ్వరరావు, కనగాల కోటి, అలవాల గురవయ్య, కనకాల శేషగిరి, వంగూరి ఏసుపాదం, బొమ్మకంటి లక్ష్మీనర్స్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరి ఆకలి తీర్చేది సన్న బియ్యం పథకం

### సహపంక్తి భోజనం చేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే వేముల వీరేశం





చిట్యాల, మేజర్‌న్యూస్ : సన్నబియ్యం పథకంతో రాష్ట్రంలోని పేదలందరికీ ఆకలి తీరుతుందని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలు అన్నారు. మంగళవారం చిట్యాల మండలంలోని శాసనమండలి చైర్మన్ స్వగ్రామం ఉరుమడ్ల గ్రామంలో తెల్లరేషన్ కార్డు లబ్ధిదారుడైన పట్ల జనార్దన్ కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం మీడియాతో వారు మాట్లాడుతూ ఊరుమడ్ల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తామని, గ్రామానికి పలు గ్రామాల నుండి వచ్చే లింకు రోడ్లను అభివృద్ధికి కృషి చేస్తామని ఈ రోడ్ల పునర్నిర్మాణానికి హెచ్ డి ఎఫ్ నిధులు 6 కోట్లు మంజూరు చేశామన్నారు. 1996వ సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమంను ఊరుమడ్ల గ్రామం నుండి ప్రారంభించబడిందని గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి , నల్లగొండ రంగారెడ్డి పాలవుత్పత్తిదారుల సమాఖ్య మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, తహసిల్దార్ కృష్ణ నాయక్ ,ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి,పిఎసిఎస్ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాట%శీ% వెంకటేశం, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జడల చిన్న మల్లయ్య యాదవ్, పల్లపు బుద్ధుడు, అద్దెల లింగారెడ్డి ,పోలగోని స్వామి, కొనేటి యాదగిరి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ధనిక పేద అనే తేడా లేదు

### – ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : పేద, దళిత అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్నీ తీసుకొచ్చిందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణం లోని తారక రామ్ నగర్ లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి పుష్పలత నివాసం లో సన్న బియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు మాట్లాడుతూ పేద వారు సంతోషంగా కడుపు నిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలోని ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు. పేద, ధనిక అనే బేధాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఒక్కో మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా ముందుకు వెళ్లాలనదే ప్రభుత్వం యొక్క ఉద్దేశం అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద కుటుంబం అయిన పుష్పలత ఇంట్లో భువనగిరి శాసన సభ్యులతో కలిసి భోజనం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 515 రేషన్ దుకాణాల్లో 2 లక్షల 17 వేల మంది రేషన్ కార్డు లబ్ధి దారులకు ఈ సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. సన్న బియ్యం వచ్చాక ప్రతి పేద కుటుంబం సంతృప్తిగా కడుపు నిండా తింటున్నామని పుష్పాలత సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఇంట్లో రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందించాలన్న చారిత్రాత్మక పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం అందిస్తోన్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని, అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,ఎండి అవేస్ చిస్తీ గ్రంథాలయ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు నరేష్, చిక్కుల వెంకటేశం, తంగళ్ళపల్లి రవికుమార్ మజహార్, ఇలియాస్, సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారి వనజాత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## – ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి



దామరచర్ల, మేజర్‌న్యూస్ ః కార్పొరేట్ వైద్యాన్ని ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు చేరువ చేసేందుకు మ్యాక్స్ కేర్ క్లినిక్ వారి ఆలోచన విధానం గొప్పదని,ప్రజలు ఆరోగ్య పరిరక్షణ కోసం మ్యాక్స్ కేర్ క్లినిక్ ఉచిత శిబిరాలను సద్వినియ్గోగం చేసుకోవాలని ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి,డాక్టర్ లలితారాణి అన్నారు. మంగళవారం మ్యాక్స్ కేర్ క్లినిక్ నిర్వాహకులు సైదావళి ఆధ్వర్యంలో మండలంలోని వాడపల్లి పోలీస్‌స్టేషన్‌లో మ్యాక్స్ కేర్ క్లినిక్ ఉచిత వైద్య శిబిరాన్ని ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ లలితారాణి పోలీస్‌స్టేషన్‌లోని పోలీస్ సిబ్బందికి బీపీ,షుగర్,బ్లడ్ టెస్టులను, ఈసీజీ టెస్టులను చేశారు. ఈసందర్భంగా డాక్టర్ లలితారాణి మాట్లాడుతూ నేత్యం ప్రజలను, శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్న పోలీస్‌వారి ఆరోగ్యాన్ని పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు.అందులో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి మ్యాక్స్ కేర్ క్లినిక్ హాస్పటల్ వారు ఈ విధంగా మెగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. ప్రస్తుత సమాజంలో ఆరోగ్యంపై అశ్రద్ధ వహిస్తూ యువత పెడదారి పడుతుందని, మంచి అలవాట్లను అలవర్చుకుని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలన్నారు.పేదప్రజల ఆరోగ్య పరరిక్షణ కోసం కార్పొరేట్ హస్పటల్ వారు మరింతగా కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో మ్యాక్స్ కేర్ క్లినిక్ అడ్మినిస్ట్రేటర్ ప్రణీత్, ల్యాబ్ టెక్నిషిన్ సాయి,జ్యోతి,రేణుక పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడానికే సన్న బియ్యం

## – ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : ధనికులు తినే సన్నబియ్యం పేదలకు పంపిణీ చేయడం కాంగ్రెస్ విజయమని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండలకేంద్రంలో మర్యాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని నిరుపేద దళిత కుటుంబంతో కలిసి భోజనం చేశారు. ఈ సంధర్భంగా పేద ప్రజలకు సన్నబియ్యం ప్రభుత్వం అందజేయడం గర్వంగా ఉందన్నారు. నిరుపేదలతో భోజనం చేయడం తన అదృష్టమన్నారు. పేద ప్రజల శ్రేయస్సుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుని పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం పేదలను అణగదొక్కిందని కాంగ్రెస్ హయాంలో ప్రజాప్రభుత్వం ప్రజల మన్నలను పొందిందన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకెళ్ళేబాధ్యత తనదన్నారు. మర్యాల గ్రామం పెద్ద గ్రామ పంచాయతీ అని, అడినన్ని నిధులు ఇవ్వడానికి సిద్ధమన్నారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన రోడ్లన్ని పూర్తి అవుతున్నాయని అన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉంచుతామన్నారు. మండలంలో తిమ్మాపురం , ప్యారారం చెఱువులు గోదావరి జలాలతో నీటిని నింపడం జరగిందని మండలంలో మరిన్ని చెఱువులని నింపుతామని నియోజవర్గంలో ఎలాంటి సమస్య ఉన్నా తమకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, అనధికారులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి యున్న శ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాలస్వామివారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఈ నెల 12వ తేదీన జరగనున్న స్వామివారి కళ్యాణ మహోత్సవ పోస్టర్‌ను ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగాని నాగన్న గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ఎంపిపి గూడెపు శ్రీనివాస్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అంజయ్య, హరీష్‌కుమార్, కవిత, నరసింహారావు, కృష్ణప్రసాద్, హనుమంత రావు, ఈవో లక్ష్మణ్‌రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు యరగాని భిక్షం, కొత్త ప్రవీణ్,శీలం సైదులు, నరసింహారావు, యరగాని సైదులు, మధు, యరగాని గోపి,గువ్వల ఆంజనేయులు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


# గురుకులంలో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం



చిట్యాల, మేజర్‌న్యూస్ : గురుకుల ప్రవేశ పరీక్షల్లో విజయం సాధించిన చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ విద్యార్థులను మంగళవారం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరము వట్టిమర్తి గ్రామం నుంచి 15 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా అందులో 11 మంది విద్యార్థులకు సీట్లు సాధించడం అభినందనీయం అన్నారు. ఇక ముందు విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.జానకి, ఎన్.సరస్వతి, డి.మౌనిక, ఎల్.సరిత, డి.భారతి, ఆర్.విమల తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత పఠనంలో కోదాడ వాసి స్వప్నకు గోల్డ్ మెడల్

## నిర్విరామంగా 18 అధ్యాయాలు, 700 శ్లోకాలు పఠనం




కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణానికి చెందిన కనమర్లపూడి స్వప్న భగవద్గీత పారాయణ పరీక్షలో గోల్డ్ మెడల్ సాధించింది. ప్రతి ఏటా మైసూరులోని శ్రీ గణపతి సచ్చిదానంద అవధూత దత్త పీఠం ఆధ్వర్యంలో నిర్వహించే భగవద్గీత పారాయణ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే 18 అధ్యాయాలు, 700 శ్లోకాలను నిర్విరామంగా పారాయణం చేసి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం గెలుచుకున్నట్లు మంగళవారం ఒక పట్టణంలో ఆమె తెలిపింది.కాగా హైదరాబాద్‌లోని దిండిగల్ లో గల దత్త ఆశ్రమంలో శ్రీ సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్‌తో పాటు సర్టిఫికెట్‌ను అందుకున్న ట్లు తెలిపారు.

# పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం, పురోహితులు కలకోట కార్తికాచార్యులు, అర్చకులు ఆరుట్ల అనిల్ కుమారాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్పించారు.పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగేశ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః తిరుమలగిరి మండల కేంద్రంలోని వెలిశాల, మాలిపురం, కోక్యానాయక్ తండా గ్రామాల్లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏలాంటి అవకతవకలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. దళారుల చేతిలో రైతులు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. తాలు పొట్టు పేరుతో తూకంలో ఏలాంటి అవకతవకలు జరిగిన అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎల్సోజు చామంతి నరేష్, మండల అధ్యక్షులు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, వీరేష్, సిసి విజయలక్ష్మి, ఏపిఎం మధుసుదన్, తహసీల్దార్, హరిప్రసాద్, ఐకెపి అధ్యక్షులు లక్ష్మి, మహిళ సంఘం సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ ః** మండల పరిధిలోని అమరవరం ప్రాథమిక వ్యవసాయ



సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ అన్నెం శౌరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నియబమనిబంధనలకు లోబడి రైతులు తేమశాతం 17కు తక్కువగా ఉండే విధంగా ఆరబెట్టి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకవచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి,మాజీ సర్పంచ్ ఉస్తేల గురువారెడ్డి, సంఘం డైరక్టర్లు గంగసాని శంభిరెడ్డి,సంఘు కార్యదర్శి పోలేబోయిన సైదులు, సంఘు సిబ్బంది పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో మంగళవారం పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మాసాయిపేట నా సొంత గ్రామం లాంటిది, వ్యవసాయం చేసిన ఏ రైతు కూడా ఇబ్బంది పడకుండా ఉండాలని రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.రైతులు అమ్మిన మూడు రోజుల్లోనే వారి ఖాతాలోకి, డబ్బులు జమ చేసే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని తెలిపారు. అలాంటి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మద్దతుధరకల్పిస్తున్నామన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ఏ రైతు కూడా ఇబ్బంది పడద్దని రైతులకు ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు, మాసాయిపేట గ్రామానికి చెరువులోకి నీరు తీసుకొని రాలేదని ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని ఇది సమంజసం కాదని అన్నారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, కళ్లెం జహంగీర్ గౌడ్, ఎండి యాకూబ్,మదర్ డెయిరీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



**మోతె :** మండల పరిధిలోని కూడలి గ్రామంలో సంఘామేశ్వర శివాలయంలో



ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రంప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మిక్కిలినేని పురుషోత్తం రావు, మేకల గురుకృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఉసిరికపల్లి రవి, వేదం హరిప్రసాద్,మాజీ ఎంపీటీసీలు మేకల శ్రీను, ఏలూరి వెంకటేశ్వర్లు, వెంకన్న, జలగం శ్రీనివాస్ రావు, బర్మవత్ అశోక్, బర్మవత్ భీఖ్య, గురవయ్య, బాలకృష్ణ, మధు, మహేష్, బానోత్ వీర, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

**మునుగోడు :** ప్రతి రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు



కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలనీ ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి కోరారు.మంగళవారం మండలంలోని మునుగోడు, కొరటికల్, గూడపూర్,పులిపలుపుల ఊకోండి,కచలాపురం గ్రామాలలో ఐకేపీ, పి.ఏ.సి.ఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రైతులు పండించిన ధాన్యాన్ని తాలు,మట్టి పెల్లలు లేకుండా వడ్లు ఆరబెట్టుకొని తీసుకువచ్చి కొనుగోలు సిబ్బందికి సహకరించాలన్నారు.ప్రభుత్వం అందించే ఏ గ్రేడ్ రకం వడ్లకు రూ. 2320 మద్దతు ధర పొందాలని సూచించారు.సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలకు అదనంగా రూ. 500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, ఐకెపి ఎపిఎం దాసరి మైసేశ్వరరావు,మండల వ్యవసాయాధికారి ఏస్.పద్మజ, వ్యవసాయ విస్తరణ అధికారులు మాధగోని నరసింహ గౌడ్,మౌనిక, టీ,మల్లేష్, వెంకటేష్, మానిటరింగ్ కమిటీ సభ్యులు జ్యోతిర్మయి, పిఏసిఎస్ డైరెక్టర్‌లు మేకల మల్లయ్య వట్టికోటి వెంకటేష్, జిట్టగోని యాదయ్య, మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న, నడింపల్లి యాదగిరి, మండల కాంగ్రెస్ నాయకులు మందుల బీరప్ప, పిఏసిఎస్ సిబ్బంది సీఈఓ పాలకూరి సుఖేందర్, నన్నూరి అశోక్ రెడ్డి, దుబ్బ పురుషోత్తం, తాటికొండ లింగస్వామి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు మండలంలోని సింగారం గ్రామంలో సంహిత రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ (సీఏస్ఏ) మార్కెటింగ్ మేనేజర్ ఏ.శివశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విదంగా తేమ శాతం 17%లోపు ఉండే విధంగా వరి ధాన్యాన్ని అరబెట్టుకొని రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఆరుగాలం కష్టం చేసి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని కోరారు.ప్రభుత్వం ప్రకటించిన ఏ గ్రేడ్ వరి రకం రూ. 2320/- మద్దతు ధర పొందాలన్నారు. సన్న రకం వరి ధాన్యానికి పండించిన రైతులకు ప్రభుత్వం అదనంగా రూ. 500/- రూపాయలు బోనస్ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంహిత రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈఓ కర్నాటి రాంబాబు, కొనుగోలు కేంద్ర ఇన్చార్జి కట్ట సుధీర్ రెడ్డి, దేప జాన్ రెడ్డి, ట్యాబ్ ఆపరేటర్ పగిల్ల స్వామి,రైతులు కట్ట రామ్ రెడ్డి,జిల్లా సుఖేందర్ , నకిరికంటి సైదులు, ఉప్పునూతల అశోక్, వట్టి అంజిరెడ్డి, ఉప్పునూతల వెంకటేశ్వర్లు,ఎంపల్ల ఎంకన్న, సోమగోని రామస్వామి, వెల్దండ వెంకటరెడ్డి, ఎల్దండ శ్రీకాంత్ రెడ్డి, కోడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



**మునుగోడు :** ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యానికి కొనుగోలు



కేంద్రాలలో ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఓబీసీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని ఇప్పర్తి గ్రామంలో డిఆర్డిఏ సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని కోరారు రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేటప్పుడు రైతు ఆధార్ కార్డు బ్యాంకు పాస్ పుస్తకం భూమి పస్తు పాస్ పుస్తకం తీసుకొని ధాన్యం ఎగుమత్తు అయ్యేటప్పుడు సిబ్బందికి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం బెనర్జీ ఐకెపి మునుగోడు ఏపీఎం దాసరి మైసేశ్వర రావు, వ్యవసాయ విస్తరణ అధికారి పాలకూరి యాదగిరి గౌడ్ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ గ్రామ శాఖ నాయకులు బొజ్జ మల్లయ్య ,చీమల రాజు యాదవ్, ఆవుల శ్రీనివాస్ యాదవ్ , బూడిద నరసింహ, మేరెడ్డి ,సుదర్శన్ రెడ్డి, ఊడుగుండ్ల సైదులు పాసు లింగయ్య, మద్ది మోహన్ రెడ్డి ,పాశం శ్రీనివాస్ రెడ్డి, దోటి నరసింహ, గాద పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లి ః** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు



సద్వినియోగం చే సుకుని మద్దతు ధర పొందాలని మండల తహసీల్ధార్ కవిత కోరారు.మంగళవారం మండల పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఆమె పిఐసి చైర్మన్ కమలాతో కలసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఏ గ్రేడ్ 2320, బి గ్రేడ్ 2300లు ధరలను రైతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్, ఏఈవో త్రివేణి, సంఘ కార్యదర్శి తవిడబోయిన గోపయ్య, సంఘ సిబ్బంది వెంకటేశ్వర్లు, ఉల్లెందుల సతీష్, సందీప్, రైతులు అప్పిరెడ్డి పాల్గొన్నారు.

# పోషణ పక్షం వారోత్సవాలను విజయవంతం చేయండి

## సిడిపిఓ లావణ్య కుమారి

మునుగోడు, మేజర్‌న్యూస్ : పోషణ పక్షం వారోత్సవాలను విజయవంతం చేయండి అని సిడిపిఓ లావణ్య కుమారి అధికారులను కోరారు. మంగళవారం మండల అభివృద్ధి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఏప్రిల్ 8 నుండి 22వ తారీకు వరకు అన్ని గ్రామాలలో అన్ని అంగన్వాడీ కేంద్రాలలో అన్ని శాఖల అందరూ కలిసి లోప పోషణ నివారించడం కోసం కృషి చేయాలన్నారు. బిడ్డ యొక్క మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత, ఎస్ఎస్ఇపి పైన అవగాహన మరియు కిషోర్ బాలికల రక్తహీనత గురించి వివరించారు. పక్షం రోజుల్లో చేయవలసిన కార్యక్రమాల గురించి షెడ్యూల్‌ను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ.శాంత కుమారి, డిప్యూటీ తాసిల్దార్ నేలపట్ల నరేష్, మండల విద్యాధికారి టీ.మల్లేష్, మండల పంచాయతీ అధికారి కె.స్వరూప రాణి, మండల వైద్యాధికారి మాధురి, ఏపీవో ఇండ్ల నాగరాజు, ఏసిడిపిఓ దేప వెంకటమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఎం.శివేష, ఎం.నాగమణి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్స్ లక్ష్మి, పద్మ ,విక్టోరియా తది తరులు పాల్గొన్నారు.



# మౌలిక వసతుల కోసం 2.55 కోట్లతో పనులు ప్రారంభం

## – ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణం సింగన్నగూడెంలోని డబల్ బెడ్రూం ఇండ్లను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఆడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డితో, అధికారులతో కలసి పరిశీలించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ డబ్బులు బెడ్ రూమ్లను పరిశీలించగా ఇండ్లన్ని అసంపూర్థిగా ఉన్నాయన్నారు. డోర్లు, కిటీకీలు లేవని,అద్దాలు పగిలి ఉన్నాయని అన్నారు. ఇక్కడ 444 ఇండ్లు ఉన్నాయని, పేదవాడికి ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించని టిఆర్ఎస్ ప్రభుత్వంనకు ప్రజలు బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించినారని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పేదల కోసం, తాను మంత్రితో మట్లాడి 2.55కోట్ల రూపాయలు మంజూరు చేయించామని, వాటర్ సప్లై, డ్రైనేజీ, కరెంట్ పనులు పూర్థి చేస్తామని అన్నారు, త్వరలో పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందజేస్తామని అన్నారు. గత బీఆరెస్ ప్రభుత్వం పేద వాడికి ఒక్క ఇల్లు కూడా ఇయ్యలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకోచ్చిందని అన్నారు. అంబేద్కర్ భవన్‌ని పరిశీలించారు.

# బిఐఎస్ క్వాలిటీ కనెక్ట్ క్యాంపెయిన్‌కు సహకరించిన అధికారులకు ధన్యవాదాలు

## – కొడారి వెంకటేష్




భువనగిరి, మేజర్‌న్యూస్ : బిఐఎస్ భారత ప్రభుత్వానికి చెందిన నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించే సంస్థ అని, దాని పై అవగాహన పెంచుకోవాలని కంజ్యూమర్ ఆక్టివిస్ట్ కొడారి వెంకటేష్ కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో "బిఐఎస్ క్వాలిటీ కనెక్ట్ క్యాంపెయిన్"కు సహకరించిన జిల్లా అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 1947లో అప్పటి భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ బిఐఎస్ ను ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. బిఐఎస్ యాక్ట్ -2016, సెక్షన్ 17 ప్రకారం 679 వస్తువులపై బిఐఎస్ ధృవీకరణ తప్పనిసరిగా ఉండాలని భారత ప్రభుత్వం చట్టం చేసిందని ఆయన తెలిపారు. వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం-2019 ప్రకారం వినియోగదారుల హక్కులకు భంగం కలగకుండా ఉండేందుకు , బిఐఎస్ కేర్ యాఫ్ ద్వారా వస్తువుల నాణ్యత తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. నాణ్యత పై అనుమానం కలిగితే అదే యాప్ ద్వారా పిర్యాదు చేసి నష్ట పరిహారం కూడా పొందే అవకాశం ఉందని ఆయన అన్నారు. గత నెల మార్చి 27 న శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని "అమేజాన్ వేర్ హౌస్" పై బిఐఎస్ అధికారులు దాడి చేసి, బిఐఎస్ అనుమతులు లేకుండా వినియోగదారులకు విక్రయించే ప్రయత్నం చేస్తున్న సుమారు 50 లక్షల రూపాయల విలువగల వస్తువులను బిఐఎస్ సీజ్ చేశారని ఆయన అన్నారు. ప్రతి వినియోగదారుడు బిఐఎస్ పై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకొని ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలని, మన హక్కులను కాపాడుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వినియోగదారుల వాలంటీర్లు తోట సాయి ప్రణీత్, ఆకోజు విరాట్‌లు పాల్గొన్నారు.

### భవన నిర్మాణ కార్మిక సంఘం

# 3వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

## – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఈ నెల 15వ తేదీన మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మీసేవ లో థంబ్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయడం లేదని, ఆన్లైన్లో నమోదు కోసం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. మోటకొండూరు మండల కేంద్రంలో జరిగే మహాసభలో నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమం రూపొందించడం జరుగుతుందని కావున జిల్లా మాసభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, భవన నిర్మాణ మండల అధ్యక్షులు తోటకూరి రమేష్, శశి కుమార్, భాస్కర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల క్రియాశీల సభ్యుల సమ్మేళనం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ మర్రిగూడ మండలం కార్యాలయం నందు మండల క్రియాశీల సభ్యుల సమ్మేళనం మండల అధ్యక్షులు రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ పార్టీ పిలుపు మేరకు అంశాల పైన చర్చించి 6, 7 తేదీలలో ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ జెండా పండుగ నిర్వహించాలన్నారు. 10.11.12 గావ్ చలో అభియాన్-బస్తి చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలని సూచించారు. ఏప్రిల్ 14 నుండి 25 వరకు. ప్రతి గ్రామంలో. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార యాస అమరేందర్ రెడ్డి. జిల్లా నాయకులు గ్యార గోపాల్, వెనేపల్లి శ్రీనివాసరావు, గ్యార యాదగిరి, మండల నాయకులు, కేసరి రవీందర్ రెడ్డి, పగిళ్ల లింగస్వామి, ముత్యం రెడ్డి, సిలివేరు వెంకటేష్, గ్యారా రామలింగం, జిల్లా కిషోర్, పంగ యాదయ్య, కుమారస్వామి, శోభన్ బాబు, నరసింహ చారి, శేఖర్. తదితరులు. పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా

# శ్రీ స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.ఏకాదశి సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి నవకలుశ పంచామృత అభిషేకాన్ని అర్చక స్వాములు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మనిమయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఆర్థిక సాయం అందజేసిన డైమండ్ యూత్ సభ్యులు

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన డైమండ్ యూత్ మాజీ సభ్యులు చలిచీమల శ్రావణ్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి 9,500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన డైమండ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు జడిగే స్వామి,మాజీ అధ్యక్షులు పబ్బు బాలకృష్ణ,గుండెపూరి ఉపేందర్,సింగం మహేష్,గుండెపూరి సతీష్,జక్క శంకర్ రెడ్డి, చలిచీమల కృష్ణ పాల్గొన్నారు.



# అంగన్‌వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమాలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పోషణ పక్షం, పోషణ అభియాన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 8 నుండి 22 వరకు మండలంలోని అన్ని అంగడి కేంద్రాలలో జరిగే పోషణ పక్వాడ్ కార్యక్రమాల కోసం ఏర్పాటుచేసిన సన్నాహక కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు 6 నెలల నుండి ఆరు సంవత్సరాల పిల్లలు పోషకాహార లోపానికి గురికాకుండా ఉండాలంటే అన్ని పోషక విలువలతో కూడిన ఆహారం అంగన్వాడీ కేంద్రాల్లో ఉంచాలని ,అన్ని విటమిన్స్ తో కూడిన బలమైన ఆహారాన్ని తీసుకొని కిశోర బాలికలు రక్తహీనత నుండి అధిగమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు సిడిపిఓ లావణ్య ,మున్సిపల్ కమిషనర్ వీరేందర్ ,హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ ,ఏపిఎం పద్మ , సూపర్వైజర్లు మనోహర్, సునీత పాల్గొన్నారు.

# వేమన పద్య పఠన పోటీలు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : జన విజ్ఞాన వేదిక, ప్రజాభారతి వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అంగడి బజార్ ప్రాథమిక పాఠశాలలో వేమన పద్య పఠన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ లోకనీతులు, సామాజిక చైతన్యం, మూఢనమ్మకాల పై విశ్వదాభిరామ వినురవేమ అనే మకుటంతో సుమారు కొన్ని వందల పద్యాలు వేమన రచించారని అన్నారు. పాఠశాలలోని 3,4 వ తరగతుల విద్యార్థిని విద్యార్థులు సుమారు పది పద్యములకు తగ్గకుండా పఠనం చేసినందుకు విద్యార్థులను అభినందించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా సీనియర్ నాయకులు జె సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయుటకు ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రథమ ద్వితీయ తృతీయ విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోళ్ళ తో పాటు వివేకానంద పుస్తకాలు, స్టీల్ బహుమతులు అందచేశారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సూరోజు భాస్కరాచారి మాట్లాడుతూ ప్రతిపద్యంలో జీవితానికి సంబంధించిన ఒక సందేశం ఉంటుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోళ్ల హనుమంతు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం కె సౌజన్య, సిహెచ్ జ్యోతి, డి లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఝార్ఖండ్ రాష్ట్రంలో గుర్తించినట్లుగానే మన రాష్ట్రంలో గుర్తించాలి

వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో త్యాగాలు చేసిన ఉద్యమకారులను ఝార్ఖండ్ రాష్ట్రంలో గుర్తించినట్లుగానే మన రాష్ట్రంలో గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని టియు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ డిమాండ్ చేశారు ఆయన మంగళవారం టియుజేఏసీ సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసిందని ఈ ప్రభుత్వం వచ్చి కూడా 16 నెలలు దాటిందని నేటి వరకు ఉద్యమకారుల.ఊసే లేదని జూన్ రెండు లోపు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడం ఖాయమని ఆయన హెచ్చరించారు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సంగిశెట్టి జనార్దన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంధమల్ల శ్రీనివాస్ చౌటుప్పల్ మండల్ ఉపాధ్యక్షులుగా ఈ పూరి శేఖర్‌ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పబ్బు లక్ష్మయ్య. చీమ కండ్ల శ్రీనివాస్ జోగు యాదయ్య నరసింహ రాజు పాల్గొన్నారు.

# మాజీ మంత్రికి ఘనస్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు







వలిగొండ, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ క్యాంప్ కార్యాలయం నుంచి మోత్కూరు మండలం దాచారం గ్రామానికి వెళుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్‌రావుకు మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు శాలువాలతో సన్మానించి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్సీ క్యామ మల్లేష్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజావర్ధన్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ కొమురెల్లి సంజీవరెడ్డి మత్స్యగిరి గుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి దేగల పాండు యాదవ్ ఐటిపాముల సత్యనారాయణ పట్టణ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఆకుల వెంకన్న కేశిరెడ్డి జనార్దన్ రెడ్డి కొమురెల్లి బాలకృష్ణారెడ్డి నానమాల ఉప్పలయ్య చెవ్వ వెంకటేశం మోటే నరసింహ చేగూరి గోపాల్ పోలేపాక సత్యనారాయణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అధిక పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి




హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : గర్భిణీలు రోజువారి ఆహారంలో అధిక పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వలన ఆరోగ్యవంతమైన శిశవును సమాజానికి అందించవచ్చుని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సోమమ్మ,పోషన్ అభియాన్ కో ఆర్డినే టర్ రాజేష్‌లు అన్నారు.దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పోషణ పక్షం కార్యక్రమంలో మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని స్థానిక అంగన్ కేంద్రం -5 లో అంగన్‌వాడి టీచర్ ఆకుల రజని ఆధ్వర్యంలో గర్భిణి, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు అంగన్‌వాడి కేంద్రంలో రోజువారి ఇచ్చే పాలు,గుడ్లు క్రమం తప్ప కుండా తీసుకపోవడంతో అధికంగా ఆకు కూరలను తినాలన్నారు.బరువు తక్కువ ఉన్న పిల్లలను అంగన్‌వాడి కేంద్రంలో గుర్తించి బాలమృతం ఇస్తున్నామని దానిని సద్వినియోగం చేసుకోవాలని వారు బాలింతలకు సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ శాంతా రాజ్యం, ఆశా కార్యకర్త సుజాత, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# యువ రైతు పాక రామచంద్రు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

## గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామానికి చెందిన యువరైతు పాక రామచంద్రు కుటుంబానికి ఐదు లక్షలు రూపాయలు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం గొర్రెల మేకల పెంపకందారుల సంఘం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో తహాశీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 18 మంగళవారం అర్ధరాత్రి టేకుల సోమారం గ్రామానికి చెందిన పాక రామచంద్రు గొర్రెల మందపై వీధికుక్కలు దాడి చేసి 23 గొర్రెలు చంపివేశాయి.మరికొన్ని గొర్రెలకు తీవ్ర గాయలైనవి.రెండున్నర లక్షల రూపాయల ఆర్థిక నష్టం జరిగింది.ఏప్రిల్ 3 గురువారం సాయంత్రం అకాల వర్షంతో పాటు పిడుగుపాటు వల్ల లక్ష రూపాయలు విలువ గల పాడిగేదె చనిపోయింది.20 రోజుల వ్యవధిలోనే రెండు సంఘటనలు జరగడంతో బాధిత కుటుంబం మానసికంగా,ఆర్థికంగా చితికిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.పాక రామచంద్రు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఆర్థికంగా చేయూత సహకారం అందించి ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చనిపోయిన జీవాలను గ్రామ పంచాయతీ,పశుసంవర్ధకశాఖ అధికారులు రికార్డుల్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించి చనిపోయిన ఒక్కొక్క గొర్రెకు పదివేల రూపాయల నష్టపరిహారం ఇచ్చి గొర్రెల కాపరులను ఆదుకోవాలని,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గొర్రెల షెడ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.స్థానిక సంస్థల ప్రత్యేక అధికారులు వీధి కుక్కల నియంత్రణ చర్యలు వెంటనే చేపట్టి జీవాలు,పశువులను కాపాడుటకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర గొర్రెల బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు పది లక్షల రూపాయల చొప్పున ఎక్స్ యగ్రేషియా ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహయ కార్యదర్శి కొండె శ్రీశైలం,మండల గౌరవ అధ్యక్షుడు చేగూరి నర్సింహ, మాజీ సర్పంచ్ సల్ల అయిలయ్య,మండల కమిటీ సభ్యులు దయ్యాల సత్తయ్య, మంటిపెల్లి వీరయ్య,దోమల సత్తయ్య,ఎరగోని జంగయ్య పాల్గొన్నారు.

# భారతదేశానికి మహానీయులు అందించిన సేవలు మరువలేనివి

చింతలపాలెం,మేజర్‌న్యూస్ః భారతదేశానికి మహానీయులు అందించిన సేవలు మరువలేనివని పలువురు నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా దేశానికి సేవలందించిన మహానీయులను స్మరించుకుంటూ రాజ్యాంగ పరిరరక్షణ ప్రతిజ్ఞ చే సినంతరం మహానీయుల చిత్రపటాలతో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ నినాదాలు చేసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు నరాల కొండారెడ్డి, నందిరెడ్డి ఇంద్రారెడ్డి, రంగాచారి,సీతారెడ్డి, అనిమిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, యోగనందరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి,సురేందర్,కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి , కార్తీక్,వెంకటరెడ్డి,కోటిరెడ్డి, జీయలుద్దీన్, నాగవేణు,వెంకయ్య,సామ్య నాయక్,రాజు, సాయిబెల్లి,హుస్సేన్,నాగేశ్వరరావు, శ్రీను, రామారావు పాల్గొన్నారు.

# ఎద్దుల పందేముల పోటీలు ప్రారంభం

చింతలపాలెం,మేజర్‌న్యూస్ః శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని ఎద్దుల పందేముల పోటీలను పలువురు నాయకులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా శ్రీరామనవమి ఉత్సవాలను గ్రామ ప్రజలు ఐక్యత,సోదరభావంతో జరుపుకోవడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి చోక్లానాయక్, బిఆర్ఎస్ నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్,న్యాయవాది నగేష్ రాథోడ్, మాజీ సర్పంచ్‌లు రవీందర్,జీవ్లానాయక్, బాదె ధనమ్మ, మాజీ ఎంపిటిసిలు లక్ష్మీబాబునాయక్, తోట అంజయ్య, మాజీ ఉప సర్పంచ్ కందిబండ నరేష్, పెద్దోజు శంకాచారి, దొంగరి రమేష్, దొంగరి సైదయ్య, గుగులోతు నరసింహారావు, శ్రీను, నాగేశ్వరరావు, రుక్మన్, రమణ, వెంకటేశ్వర్లు, సైదా, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే సమీక్ష

**100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనుల ప్రారంభం,**

**కోదాడ ఆర్టీసీ బస్టాండ్ పునర్నిర్మాణ శంకుస్థాపనల పై ఎమ్మెల్యే పద్మావతమ్మ సమీక్ష**

**త్వరలో ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్ ప్రారంభించాలని ఆదేశాలు**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్, సంబంధిత శాఖ అధికారులు**





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడకు 26 కోట్లతో మంజూరై శంకుస్థాపన గావించబడ్డ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభం పై, మూడు కోట్లతో మంజూరైన స్కానింగ్ సెంటర్ ప్రారంభం పై, 17 కోట్లతో మంజూరైన కోదాడ ఆర్టీసీ నూతన బస్టాండ్ శంకుస్థాపన కు సంబంధించిన పనులపై అమ్మ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్‌తో పాటు రెండు శాఖల జిల్లా అధికారులు స్థానిక అధికారులు పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సమీక్షలో ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించి వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా స్కానింగ్ సెంటర్ ఏర్పాటు పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలోనీ మాలిక వసతులను కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే పద్మావతమ్మ తగు సూచనలను చేశారు. అనంతరం అన్ని వార్డులు తిరిగి రోగులతో మాట్లాడి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ యూనియన్ లోకి తేవాలని కలెక్టర్, ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రుల్లో సరిపడ వైద్యులను, సిబ్బందిని నియమించామని త్వరలోనే మంత్రి, ఎమ్మెల్యేతో స్కానింగ్ సెంటర్ ను ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో ఆర్టీసీ బస్టాండ్ నూతన భవనానికి త్వరలో శంకుస్థాపన చేసి వేగంగా నిర్మించేందుకు కలెక్టరు సమంత శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ కార్యక్రమాలలో డిఎంహెచ్ఓ కోటాచలం, స్థానిక ఆసుపత్రి సూపరిండెంట్ దశరథ నాయక్, ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, అదేవిధంగా ఆర్టీసీ జిల్లా, స్థానిక అధికారులు, కాంగ్రెస్ నాయకులు సుందరి వెంకటేశ్వర్లు, బాల్ రెడ్డి, తుమాటి నాగిరెడ్డితో పాటు పలు నాయకులు పాల్గొన్నారు.

***సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే***



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మోతే మండలంలోని 50 మంది లబ్ధిదారులకు మంజూరైన 16 లక్షల నలభై వేల రూపాయల చెక్కులను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, మోతే మండల పార్టీ అధ్యక్షుడు కీసర జితేందర్ రెడ్డి, పలు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అసైన్మెంట్ కమిటీలో ఎమ్మెల్యే జయవీర్ సమావేశం



హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తిరుమలగిరి సాగర్ మండలంను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా తిరుమలగిరి సాగర్ మండలం నందు గల గ్రామాలలో రెవెన్యూ, సర్వే సిబ్బంది ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేయడం జరిగినది. అట్టి ఎంజాయ్ మెంట్ సర్వే చేసి అర్హులను గ్రామాల వారీగా అర్హులను గుర్తించడం జరిగినది. అట్టి అర్హులకు అసైన్ మెంట్ పట్టాలు జారీ చేయాలని సదుద్దేశంతో నేడు సబ్ కలెక్టర్ మిర్యాలగూడ కార్యాలయం నందు అసైన్ మెంట్ కమిటీ సమావేశం కావడం జరిగినది. అట్టి కమిటీలో భాగంగా నేడు అసైన్ మెంట్ కమిటీ సభ్యులు నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి, కన్వీనర్ సబ్ కలెక్టర్, మిర్యాలగూడ, సభ్యులు ప్రాజెక్టు డైరెక్టర్ హాజరైనారు. ఇట్టి అసైన్‌మెంట్ కమిటీలో నేడు తిరుమలగిరి సాగర్ మండలం నందు 13 గ్రామాలకు సంబంధించి ప్రభుత్వ భూములలో కాస్తు కబ్జా కలిగి యుండి సేద్యం చేయుచూ అర్హత కలిగిన సుమారు 4500 మందికి సుమారు 4000 ఎకరాలకు లావుని పట్టాలు జారీ చేయుటకు గాను ఆమోదించడం జరిగినది. త్వరలో అట్టి అర్హులకు అసైన్ మెంట్ పట్టాలు జారీ చేయడం జరుగుతుంది. ఇట్టి సమావేశంలో తిరుమలగిరి సాగర్ మండల తహశీల్దార్, పైలట్ ప్రాజెక్ట్ టీం లీడర్లు, డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు హాజరు కావడం జరిగినది.

# అశ్లీల వీడియోలు చూసి ఇతర గ్రూప్‌లకు షేర్‌చేసిన వ్యక్తి అరెస్టు

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : బాలల అశ్లీల వీడియోలు చూసి ఇతర గ్రూప్‌లకు షేర్ చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు సిఐ చరమంద రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన కాల్వ శ్రీనివాసరావు అను అతను గత నాలుగు సంవత్సరాల నుండి సెల్‌ఫోన్‌కు బానిసై, ప్లే స్టోర్ నుండి మెస్సేంజర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని అట్టి యాప్ నందు అశ్లీల వీడియోలు చూస్తూ 2022 సెప్టెంబర్ నెలలో బాలల అశ్లీల వీడియో చూడడమే గాక మెస్సేంజర్ యాప్‌లో ఉన్న ఇతర గ్రూప్‌లకు షేర్ చేయడంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ గమనించి హుజూర్‌నగర్ పిఎస్‌కు ఫిర్యాదు పంపగా, హుజూర్‌నగర్ ఎస్ఐ కేసు నమ్మోదు చేసి మంగళవారం శ్రీనివాసరావు అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకుని విచార ంచగా తన తప్పును ఒప్పుకోవడంతో, అతని నుండి చరవాణి, సిమ్‌కార్డును స్వాధీనపర్చుకుని అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. సామాజిక మాధ్యమాలను మంచి పనులకే ఉపయోగించుకోవాలని, ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలకు, చట్టవ్యతిరేక పనులకు ఉపయోగించరాదని ముఖ్యంగా బాలల అశ్లీల చిత్రాలను చూడడటం, షేర్ చేయడం నేరమని పోలీసులు హెచ్చరించారు. అట్టి వ్యక్తులపై సైబర్‌క్రైమ్ అధికారుల నిఘా ఎప్పుడు ఉంటదని, కావున ఎవరు చెడు అలవాట్లకు లోను కాకుండా, గుర్తు తెలియని వ్యక్తులు పంపించే ఎలాంటి లింక్‌లు ఓపెన్ చేయవద్దని, లోన్ యాప్‌ల జోలికి వెళ్లవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు.

# పిచ్చమ్మకు నివాళులర్పించిన మాజీ మంత్రి హరీష్ రావు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని దాచారం గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేవూరి ధర్మేందర్ రెడ్డి తల్లి పిచ్చమ్మ ఇటీవల మృతి చెందగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మంగళవారం సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధర్మేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామక్రిష్ణారెడ్డి, ఆలేరు, నకిరేకల్, మునుగోడు, భువనగిరి మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, క్యామ మల్లేష్, బండ నరేందర్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు ఉన్నారు.

# ఐకేపీ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలంలోని నల్ల బండగూడెంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దాన్యం కొనుగోలు రైతులను ఇబ్బందులు గురిచేయొద్దని, కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలో డబ్బులు చెల్లిస్తామని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ సూర్యనారాయణ, తాసిల్దార్ తోపాటు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన

కోదాడ, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని కోదాడలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రంగా థియేటర్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

